స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి : 79 సంచిక 39 26-9-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

షైన్
సూపర్ స్పెషాలిటి దంత వైద్యశాల
డా॥ SK. మహమ్మద్ అలి
కాస్మెటిక్ డెంటల్ సర్జన్
ఫోన్ : 0861 - 2340032




D.R. UTTHAMA HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777

# ముగ్గురికీ చావు బ్రతుకుల సమస్యే!

రాష్ట్ర రాజకీయం మూడు పడవల ప్రయాణంగా మారిపోతున్నది. కాంగ్రెస్, టిడిపి, ప్రజారాజ్యం పార్టీలు మూడూ అధికారం కోసం పోరులో



సమవుజ్జీలుగా తయారవుతున్నాయి. ఎవరు క్రింద పడతారో, ఎవరు పై చేయి సాధిస్తారో అర్థం కాని అయోమయ వాతావరణం నెలకొంటున్నది. ఒకరకంగా చెప్పాలంటే ఇది మూడు పార్టీల పోరుగా కంటే, ముగ్గురు నేతల భీషణ సమరంగా జరుగుతున్నది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు, చిరంజీవి రేపటి ఎన్నికలను చావు బ్రతుకుల పోరుగా భావించక తప్పదు.

ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డికి నిన్నమొన్నటి వరకు మళ్లీ అధికారం తన కాళ్ల దగ్గరకు నడిచి వస్తుందన్న ధీమా వుండేది. తాను అమలు చేసిన ప్రాజెక్టులు, పేదలకు అందించిన పథకాలు, రైతులకు చేసిన మేలు తన గెలుపుకు రథచక్రాల వలె ఉపయోగపడతాయని భావించారు. తాను జగన్నాథ రథం ఎక్కి పరుగులు పెడుతుంటే, చంద్రబాబు నాయుడు ఆ



చక్రాల క్రిందపడి నలిగిపోతాడనే భావనలో వుండినాడు. కానీ ప్రజారాజ్యం ఏర్పాటు తర్వాత ఆ ధీమా అంతరించి పోయింది. రాజకీయం కుల సమరంగా పరిణమించే సూచనలు ఆయన్ను భయపెడుతున్నాయి. మార్పు కోరే ప్రజలకు చిరంజీవి పార్టీ ఒక వేదికగా మారుతున్నది. రేపటి ఎన్నికలలో గెలవడం చాలా అవసరం ముఖ్యమంత్రికి.

గత నాలుగేళ్లలో వైఎస్ ప్రభుత్వం కుంభకోణాలకు, గోల్మాల్ వ్యవహారాలకు, బంధుప్రీతికి, అవినీతికి ఆలవాలంగా నడిచింది. ముఖ్యమంత్రి సన్నిహితులైన వారు వేలాది ఎకరాల ప్రభుత్వ భూమిని స్వంతం చేసుకొన్నారు. జలయజ్ఞంలో ఎన్ని ఘోరాలు జరిగాయో లెక్కే లేదు. తాను మళ్లీ అధికార పగ్గాలు చేపట్టలేకపోతే, ఈ వ్యవహారాలన్నింటిపైనా దర్యాప్తులు, విచారణలు సహజంగా జరిగిపోతాయి. ఒక్కొక్క ఫైల్ తెరిచి చూస్తే ఎంత భయానకమైన ప్రజాద్రోహం బయట పడుతుందో ఆయనకు బాగా తెలుసు. తమిళనాడులో జయలలిత, పంజాబ్‌లో అమరేంద్ర సింగ్ వంటి వారి వలె



తానూ చేదు అనుభవాలు ఎదుర్కోక తప్పదు. కోర్టులు, విచారణా కమీషన్లకు సమాధానం చెప్పుకోవడానికే జీవితకాలం సరిపోదు. పై పెచ్చు పార్టీ ఓటమి జరిగితే, కాంగ్రెస్ పెద్దలు కూడా తనను చరిత్ర చెత్తబుట్టలోకి విసిరి పారేస్తారు తప్ప, ఆపదలో ఆదుకోవడం జరగని పని. ఈ ప్రమాదం నుంచి తప్పించుకోవాలంటే, మళ్లీ గెలిచి తీరాలి. అందుకు ఎన్ని వేల కోట్లు ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా వున్నాడు ముఖ్యమంత్రి.

తెలుగుదేశం నేత చంద్రబాబుకు గెలుపు మీద ఏ మాత్రం నమ్మకం లేదు. వైఎస్ అవినీతి మీద, పరిటాల రవి హత్య వంటి సంఘటనల మీద ప్రజలను రెచ్చగొట్టి, ఎంతో కొంత లాభపడదామనే ప్రయత్నం తప్ప తనకు ప్రజలు మరొకసారి అధికారం ఎందుకు అప్పచెప్పాలో వివరించలేకపోతున్నాడు చంద్రబాబు. ఆ అనుమానంతోనే ఎన్టీఆర్ కుటుంబం మొత్తాన్ని రంగంలోకి దింపి, సినిమా గ్లామర్‌ను ఆసరా చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. ఒక వేళ ఏ కారణం చేతనైనా గద్దె ఎక్కలేకపోతే, తన పార్టీ తన చేతులలో నుంచి జారిపోతుందన్న భయం ఆయనలో వుంది. హరికృష్ణ, బాలకృష్ణ అందుకు పూనుకొంటారనే సందేహం వుంది. గత ఎన్నికలలో ఓటమి చవిచూసిన కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తానే కాబట్టి, పార్టీని పదిలంగా కాపాడుకోగలిగాడు. మరొకసారి ఓటమి ఎదురైతే ఆ పట్టు నిలువదు. ప్రజలలో మీకు ఆదరణ లేదనే కారణం చూపించి పార్టీ పెత్తనాన్ని తన చేతుల్లో నుంచి పెరుక్కొనే అవకాశాలు జాస్తిగా వున్నాయి. అందువల్ల ఈ ఎన్నికలలో గెలిచితీరాలాయన. అందుకోసం ఒక వైపు ఎన్టీఆర్ కుటుంబాన్ని, మరొక వైపు వామపక్షాలను జాగ్రత్తగా పట్టుకొస్తున్నారు. వీలైతే టిఆర్ఎస్‌తో కూడా చేతులు కలపడానికి చూస్తున్నాడు. కమ్యూనిస్టు పార్టీల జాతీయ నేతలతోనూ, బిఎస్‌పి అధినేత్రి మాయావతితోనూ నిరంతరాయంగా సంప్రదింపులు జరుపుతున్నాడు. మహాకూటమి కలలు కంటున్నాడు.'

చిరంజీవికి కూడా గెలుపు తప్పనిసరి. తన ముప్పై ఏళ్ల సినీ గ్లామర్‌ను పణంగా పెట్టి ప్రజా జీవితంలోకి వస్తున్నాడాయన. ఎన్నికలలో గెలిచి, అధికారం చేపడితే ఎన్టీఆర్ వలె చరిత్ర సృష్టించిన వాడిగా ప్రజల మనసుల్లో నిలిచి పోతాడు. పొరపాటున అది జరగకపోతే అటు సినిమా జీవితం అంతమై పోతుంది. ఇటు ప్రజా జీవితంలో కూడా ఎగతాళి, హేళనలు ఎదురౌ

తరువాయి 14వ పేజీలో



## 70 ఏళ్ల క్రితం ఈ వారం

**గిరి గారితో ఒక కూలివాని గోడు**

కూలన్నా చూపండి.
భూములన్నా ఇవ్వండి.
లేదా
బాంబులతో నైనా చంపండి.

గిరి గారి నెల్లూరు పర్యటనలో 19తేది గందవరం వెళ్లి కొడవలూరు రైల్వేస్టేషనులో బండి లేటయినందున కూర్చోనుండగా బిల్లంకొండ చిన చెంచయ్య అనే 50 సంవత్సరాలు పై బడ్డ వద్దె? కొడవలూరు చెర్లో తాను సాగుచేసే భూమి విషయంలో పిడబ్ల్యుడి వారు ఆక్షేపించగా కలెక్టరుకు అర్జీ పెట్టుకుంటే విషయం తేలనందున ఆ

**30-9-1938**

పేజీలు: 12 వెల: అర్ధణా

విషయ సందర్భంగా గిరి గారిని దర్శించి అరగంట సేపు కూలీల గోడు రెక్కాముక్కా ఆడకుండా ప్రాక్టికల్‌గా పేదలకుండే అన్నీ సమస్యల గూర్చి చెప్పుకున్నాడు. పేదల హృదయ వేదనంతా భగవంతుడు ఇతని ద్వారా చెప్పించాడన్నట్లు హృదయ విదారకంగా వుండింది అదృశ్యం. మంత్రి దంగైపోయారు. రాజకీయ విజ్ఞాన పారంగతులు తెల్పలేక తంటాలు బడే విషయాలు నివారణ మార్గాలు - మంత్రి, కలెక్టరు వేసే ప్రతి ప్రశ్నకు అతికిన - నచ్చిన - తిరుగు ప్రశ్నలేని జవాబులు. ఆహా! నిజంగా పేదల హృదయం ఎంత కుమిలి పోతున్నదో? ఆ సంభాషణం దృశ్యం చూచిన వారికే అర్థం గావాలి.

**చింతామణి**

ఆంధ్రసభ వారు 26 తేది చింతామణిలో కొన్ని సీన్లు మాత్రం ప్రదర్శించారు. చింతామణి పాత్ర ఈదర వెంకటసుబ్బయ్య గారు ధరించారు. వీరు మాకండ్లకు క్రొత్త - బిల్వమంగళ సమాగమాది ముఖ్యభాగాలు కొన్ని ఒమిట్ చేశారు. కావున విరియని మొగ్గగనే దర్శించినట్లు లెక్క! వికసించిన పువ్వులో గాని సౌరభం తెలియదు.

## కరుగుతున్న కల

వడగాలి తగిలిన మంచు గడ్డ వలె కరిగిపోతున్నది కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ స్వప్నం. అమెరికా ఆర్థిక సంస్థలు వరసబెట్టి దివాలా తీస్తుండడంతో, ఈ రంగంలో రంగుల కలలు అల్లుకొని బ్రతుకుతున్న లక్షలాది మంది యువతీ, యువకుల భవిష్యత్తు ఏమిటన్న భీతి కల్గుతున్నది.

అమెరికాలోని అతిపెద్ద ఆర్థికసంస్థలలో నాలుగవ స్థానంలో వున్న లేమాన్ బ్రదర్స్ ఒక్క రాత్రిలో దివాలా తీసింది. మితిమీరి ఇళ్ల కొనుగోలు రుణాలు ఇవ్వడం, అవి వసూలు కాకపోవడం, రియల్ ఎస్టేట్ రంగం పతనం చెందడం దానితో అప్పు కట్టని ఇళ్లను స్వాధీనం చేసుకొని, వేలం పెట్టినా కొనేవారు లేక పోవడం వంటి కారణాల వల్ల ఆ సంస్థ దివాలా దీసింది. 158 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర, 29లక్షల కోట్ల ఆస్తులున్న భారీసంస్థ ఇది. మన దేశంలోని టాటాలు, అంబానీలు, బిర్లాలు, ఎయిర్‌టెల్ వంటి ప్రథమ స్థానంలో వున్న 100 కంపెనీలను కలిపినా లేమాన్ బ్రదర్స్ ఆస్తులలో సగం కూడా వుండవు. సినిమా హాళ్ల సైకిల్ స్టాండ్‌లో ఒక సైకిల్‌ను తోస్తే, వరస మొత్తం పడిపోయినట్లు లేమాన్ బ్రదర్స్‌తో పాటుగా అమెరికాలోని ఆర్థికసంస్థలన్నీ కుప్పకూలి పోతున్నాయి. కొండంత ఆస్తులున్న మహా సంస్థలివి. ఎఐజి అనే ఇన్సూరెన్స్ సంస్థలో 7 కోట్లా 80 లక్షల మంది అమెరికన్లు భీమా చేసుకొని వున్నారట. ఆ కంపెనీ దివాలా తీస్తే, అమెరికన్ జనాభాలో మూడో వంతు మందికి జీవిత భీమా వుండదు. ఆరోగ్య భీమా కూడా వుండదు. ఇన్సూరెన్స్ లేకుంటే అమెరికాలో జ్వరం వచ్చినా వైద్యం చేసే వారు వుండరన్న నిజాన్ని అర్థం చేసుకొంటే ఈ సంస్థ పతనం అమెరికన్లను ఎంత దారుణంగా దెబ్బ తీస్తుందో బోధపడుతుంది. మెర్లించ్, మోర్గాన్ స్టాన్లీ, గోల్డ్‌మెన్ సాచెస్ వంటి అతి పెద్ద సంస్థలన్నిటిదీ ఇదే దుర్గతి. చిన్నస్థాయిలో మరొక 500 బ్యాంకుల వరకు దివాలా అంచులో వున్నాయట. ఒక్క మాటలో చెప్పాలంటే, అమెరికన్ సమాజం చరిత్ర ఎరుగనంత తీవ్రస్థాయిలో ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది.

దీని ప్రభావం ప్రపంచం మొత్తంలో భూకంపం వచ్చినంత ప్రకంపనలు సృష్టిస్తున్నది. సహజంగానే మనదేశం కూడా అందుకు లోనౌతున్నది. మన దేశంలో సాఫ్ట్‌వేర్ దిగ్గజాలైన సత్యం, ఇన్ఫోసిస్, విప్రో, టిసిఎస్, కాగ్నిజంట్ వంటి కంపెనీల మొత్తం వ్యాపారంలో అమెరికన్ ఆర్థిక సంస్థల వాటా 40 శాతం వరకు వుంటుందని అంచనా. ఆ సంస్థలు ఇప్పుడు కొత్తగా సాఫ్ట్‌వేర్ మీద పెట్టుబడులు పెట్టే పరిస్థితులలో లేవు. అందువల్ల అంత మేర మన సాఫ్ట్‌వేర్ కంపెనీలకు వ్యాపారం, రాబడి తగ్గిపోతాయి. దాని ఫలితంగా ఈ రంగంలో పని చేసే యువ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల ఉద్యోగాలకు ముప్పు వస్తున్నది. వున్న వారికి ఉద్యోగ భద్రత పోతున్నది. కొత్తగా కాలేజీల నుంచి బయటకు వస్తున్న వేలాది మందిని నిరుద్యోగ భయం వెన్నాడుతున్నది.

మరొకప్రక్క మనదేశంలోని పెద్ద పెద్ద రియల్ ఎస్టేట్ నిర్మాణాలు, మెట్రో రైల్ వంటి భారీ ప్రాజెక్టులు, రిలయన్స్ వంటి ప్రథమస్థాయి కార్పొరేట్ కంపెనీలు తమ పెట్టుబడుల కోసం ఈ అమెరికన్ ఆర్థిక సంస్థల మీదనే ఆధారపడుతూ వుంటాయి. భారతీయ కంపెనీలలో ఈక్విటీ వాటాలు కొనుగోలు చేస్తున్నాయి. ఆ ఆర్థిక మద్దతుతోనే మన దేశంలోని పలు భారీ ప్రాజెక్టులు నడుస్తున్నాయి. ఇప్పుడు ఆ పెట్టుబడుల ప్రవాహం నిలిచి పోతున్నది. మరొకప్రక్క ఇప్పటికే పెట్టిన పెట్టుబడులను వెనక్కు తిరిగి ఇమ్మని ఒత్తిడి చేసే పరిస్థితులూ కన్పడుతున్నాయి. దీనివల్ల దేశంలోని చాలా ప్రాజెక్టులు సగంలో ఆగిపోయే ప్రమాదం కన్పిస్తున్నది. అంతేమేర ఆర్థిక మద్దతు ఇచ్చే స్థోమత మన బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు లేదు. హైదరాబాద్ మెట్రో రైలు ఇందుకొక ఉదాహరణ. దాని భవిష్యత్తుపై అప్పుడే అనుమానాలు మొదలైనాయి.

ఈ ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని కాపాడడం మన ప్రభుత్వాలకు పెను సవాల్ క్రింద లెక్క. రిజర్వు బ్యాంక్ గవర్నర్‌గా ఇటీవలనే రిటైర్ అయిన వేణుగోపాల్ రెడ్డి ముందు చూపుతో ఈ ప్రమాదాన్ని పసిగట్టి, బ్యాంకింగ్ వ్యవస్థను కాపాడాడని చెప్తున్నారు. సాఫ్ట్‌వేర్ పరిశ్రమ, భారీ ప్రాజెక్టల నిర్మాణంలో అటువంటి చొరవ, రక్షణ చర్యలను చేపట్టవల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద వుంది. ప్రధాని మన్మోహన్ సింగ్, ఆర్థికమంత్రి చిదంబరంలు ఆ బాధ్యతను ఎంతవరకు నెరవేరుస్తారన్న దాని మీద మన ఆర్థిక భవిష్యత్తు ఆధారపడి వుంటుంది. సాఫ్ట్‌వేర్ పరిశ్రమలో ఇప్పటికే సంక్షోభం మొదలైపోయింది. మొదటి నెలలోనే దాదాపు 50వేల మందికి ఉద్యోగాలు వూడాయి. తక్షణం ఏదో ఒక అత్యవసర పథకం అమలు చేయకుంటే లక్షలాది యువ ఇంజనీర్లు వీధినపడతారు. వారి కలలు కరిగిపోతాయి.

## 50 ఏళ్ల క్రితం ఈ వారం

**సోమశిలకు ఏడుకోట్ల అప్పు ఇప్పిస్తా!**

సోమశిల ప్రాజెక్టు విషయంలో రైతుల నుండి 7కోట్ల రూపాయలు అప్పు ఇప్పిస్తానని, పని ప్రారంభిస్తామని మంత్రి నుండి ఖచ్చితమైన హామీ వస్తే ఒక కోటి ముందుగా డిపాజిట్ చేయిస్తానని, జిల్లా ఇరిగేషన్ మహాసభలో ఎ.సి సుబ్బారెడ్డిగారు ఉద్ఘాటించారు. రైతులకు సోమశిల సాధించి పెట్టడంకంటే తనకు సంతోషమైన కార్యం వేరొకటి లేదని, దీనికొరకు తన శాసనసభ్యత్వాన్ని వదలుకొనియైనా, జిల్లాలో పాదయాత్ర చేసి 7కోట్ల రూపాయలు వసూలు చేయగల

**19-9-1958**

పేజీలు: 12 వెల: 0-3-0

నని ఏ.సి. చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన మంత్రిగారు ఇరిగేషన్ విద్యుచ్ఛక్తికి డబ్బు ఈపాటికే అయిపోయిందని, వివిధశాఖలలోని మిగులు డబ్బును విద్యుచ్ఛక్తికి మరలించబోతున్నామని మంత్రి వెల్లడించారు. నాగార్జున సాగర్ ప్రథమదశలో దర్శి తాలుకాలో 95వేల ఎకరాలు సాగు కాగలదని; అందరూ పనిచేస్తే కావలి, కనుపూరు కాల్వలను సాధించవచ్చునని; 29లక్షల ఖర్చుతో నెల్లూరు ఆనకట్ట రీమాడలింగు స్కీమును త్వరలో అమలు జరుపుతామని; తీర్వ జాస్తి ఐదేండ్లు చెల్లించి వుంటే తర్వాత చెల్లించబనిలేదని నరసింగరావు చెప్పారు.

**ఏ.సి.రెడ్డి విదేశ పర్యటన**

రాష్ట్ర మార్కెటింగు ఫెడరేషన్ అధ్యక్షుడుగా ఏ.సి.సుబ్బారెడ్డిగారు అక్టోబరు 1తేదీ నుండి 25రోజుల పాటు సిలోన్, బర్మా మలయా, సింగపూరులలో పర్యటించనున్నారు. మార్కెటింగు ఫెడరేషన్ ఎగుమతి జేసే వస్తువుల మార్కెట్ విస్తరణను గూర్చి సుబ్బారెడ్డి గారు పరిశీలిస్తారట. వీరి ఈ పర్యటనలో ఏ.సి. నమ్మినబంటు ఫెడరేషన్ కార్యదర్శి ఎన్.ఎస్. పంతులు గూడా వుంటారట.

## జనవాణి

# మంచివార్తలు వ్రాస్తున్నారు!

ఎన్ని పత్రికలు వచ్చినా 'జమీన్ రైతు' ముందు అవన్నీ బలాదూర్. ఏ పత్రికలో రాని వార్తలు నిర్భయంగా వ్రాసేది జమీన్‌రైతు లోనే. ఆత్మకూరు సిఐ భార్యగారి చోరకళ, దొంగతనాలు చేస్తున్న హోమ్‌గార్డులు, మంచినీటి క్యాన్ల వ్యాపారంలో లొసుగులు, తిప్ప స్టేషన్‌లో దొంగలు తప్పించుకోవడం వెనుక లోగుట్టు ఏ పత్రికలోనూ రాలేదు. ప్రజల పక్షాన నిలబడి నిర్భయంగా అవినీతి, అక్రమాలను బయట పెడుతున్న 'జమీన్‌రైతు'కు అభినందనలు.

పి.రామలింగరాజు నెల్లూరు

# ఉగ్రవాదాన్ని అణచలేరా?

ఉగ్రవాదులు మరోమారు దేశ రాజధాని ఢిల్లీలో బాంబుపేలుళ్లతో తమ రక్తదాహాన్ని తీర్చుకొన్నారు. దేశ ప్రధాని మన్మోహన్‌సింగ్, యుపిఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ యధాశక్తి పడికట్టు పదాలతో ఖండన ప్రకటనలు చేసి చేతులు దులుపుకొన్నారు. ఇంకొందరు నిఘా సంస్థల్ని నిందిస్తూ కాలం గడిపేస్తున్నారు. భారతీయుల ఓట్ల కోసం కాకుండా ఉగ్రవాదులను ఏమైనా చేస్తే అల్పసంఖ్యాకుల ఓట్లు పోతాయని భావిస్తున్న నేతలున్నంత వరకు దేశంలో ఉగ్రవాదులను అణచి వేయలేరేమో? సంఘ్ పరివార్ శక్తులు బాంబుల తయారీలో వుంటున్నాయని వస్తున్న వార్తలపై వాస్తవాలను మన నిఘా సంస్థలు బట్టబయలు చేయలేనంత బలహీనులా?

కె.సువర్చల కావలి

# ఎన్నికల వరాలు!

స్వాతంత్ర్యం వచ్చిన ఈ 60 ఏళ్లలో కొన్ని రంగాల్లో మాత్రమే దేశం అభివృద్ధి సాధించింది. దీనికి పనికి మాలిన పాలకులే కారణం. దేశంలో లెక్క లేనన్ని చోట్ల బాంబుపేలుళ్లు జరిగినా ప్రజలు ఏనాడూ ఎన్నుకోని శివరాజ్ పాటిల్ హోంమంత్రిగా కొనసాగుతున్నారు. నిరంతరం అన్ని పార్టీల నేతలు ఎన్నికల్లో ఓట్లు పొందను జిమ్మిక్కుల వైపు దృష్టి సారించి వుంటారు. ఆరవ వేతన సంఘం అమలు, మహిళా ఉద్యోగినులకు లెక్కకు మించి ప్రసూతి సెలవులు, ఉచితంగా ఇళ్లు కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వాగ్దానాలు. రాష్ట్రంలోనూ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి దేన్నీ కాదనడం లేదు. 50వేల టీచర్ పోస్టులు, మూడు వేల లెక్చరర్ పోస్టుల భర్తీ, వుద్యోగులకు మధ్యంతర భృతి ఇవన్నీ ఎన్నికల వరాలే.

వాస్తు రామచంద్ర నెల్లూరు

# జాతీయ అవార్డు గ్రహీతకు అభినందనలు!

నాయుడుపేట ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ నాగరాజు గారు జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డును రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ చేతులమీదుగా అందుకోవడం జిల్లా వాసులందరికీ ఆనందకరం. సృజనాత్మకతకు మారుపేరుగా, పిల్లలు మెచ్చేలా గుణాత్మక విద్యాబోధనతో ఈ అవార్డును సాధించారాయన. గతంలో నాయుడుపేటలోనే పనిచేస్తుండిన మోహన్‌రావు అనే సైన్స్ టీచర్ విద్యాబోధనతోపాటు అనూహ్య శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణలు చేసి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందారు. నాయుడుపేట ఉపాధ్యాయులను జిల్లాలోని ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకొంటే బాగుంటుంది.

ప్రొ॥నాగరాజరావు హైదరాబాద్

# మావోయిస్టుకు మర్యాదలా?

మనదేశంలో మావోయిస్టు పార్టీపై నిషేధం కొనసాగుతోంది. ఈ దశలో భారతదేశ పర్యటనకు వచ్చిన నేపాల్ పాలకుడు, మావోయిస్టు నేత ప్రచండకు రెడ్ కార్పెట్ పరచి స్వాగతం పలికారు. ఇదెంతవరకు సమంజసం? ప్రచండ అధికారంలోకి రాకమునుపు భారత్‌ను ఒక విధంగా చూశారు. వచ్చాక మరో విధంగా చూస్తున్నారు. దీనికి ఆయన చైనా పర్యటనే సాక్ష్యం. ఏదిఏమైనా ప్రచండ పట్ల భారత ప్రభుత్వం, నాయకులు వ్యవహరించిన ధోరణి సరికాదు.

టి.కోటేశ్వరరావు కోవూరు

# పోలీసులు అధికారులకు కూడా ఎందుకంత పాడు బుద్ధి?



నాగార్జునసాగర్ రెండవ దశ నిర్మాణం కోసం ప్రకాశం జిల్లా కురిచేడు నుంచి పాదయాత్ర చేపట్టి మాట్లాడుతున్న మాజీ మంత్రి మాదాల జానకిరాం. ప్రక్కన స్వాతంత్ర్య సమరయోధుడు రావిపాటి మహానంద.

నెల్లూరు మేయర్ పులిమి శైలజకు గన్‌మెన్ల రక్షణ తొలగించడంలో నెల్లూరు జిల్లా పోలీస్ అధికారులు ప్రవర్తించిన తీరు ప్రజలలో తీవ్ర విమర్శకు దారి తీస్తున్నది. మేయర్‌కు రెండేళ్లుగా గన్‌మెన్ల సౌకర్యం కల్పిస్తున్నది ప్రభుత్వం. ఆమె ఇటీవల కాంగ్రెస్‌కు రాజీనామా చేసి, ప్రజారాజ్యం పార్టీలో చేరారు. ఆ పని కోసం హైదరాబాద్ వెళ్లిన ఆమె నెల్లూరు స్టేషన్‌లో రైలు దిగగానే, గన్‌మెన్లను ఉపసంహరిస్తూ ఉత్తర్వు జారీ చేశాడు ఎస్పీ. ఆమెతో పాటుగా ప్రజారాజ్యంలో చేరిన ఎసి సుబ్బారెడ్డి మనుమడు, ఆనం వెంకట రమణారెడ్డి ఆ సమయంలో భారీస్థాయి ప్రదర్శన తలపెట్టాడు. అందులో మేయర్ కూడా పాల్గొంటున్నారు. సరిగ్గా ప్రదర్శన ప్రారంభమయ్యే సమయంలో గన్‌మెన్లను వెనక్కు రమ్మని ఫోన్ చేశారట అధికారులు. ప్రదర్శన తర్వాత వస్తామని చెప్పారు వారు. అది నచ్చని ఎస్పీ గారు ఇద్దరు ఎస్‌ఐ స్థాయి అధికారులను ప్రదర్శన వద్దకు పంపి, గన్‌మెన్లను బలవంతంగా వ్యాన్ దింపి, వెనక్కు రప్పించారు.

ఇది పెద్ద వివాదంగా మారడంతో గన్‌మెన్ల తొలగింపుతో తనకు సంబంధం లేదని; సెక్యూరిటీ విభాగం జూన్‌లోనే ఆ నిర్ణయం తీసుకొన్నదని పేలవమైన ప్రకటన చేశాడు ఎస్పీ మల్లారెడ్డి. తన వాదన వినడానికి నెల్లూరు



ఎస్పీగారు తన దుష్ట చేష్ట మీద ఆత్మపరిశీలన చేసుకోవడం బాగుంటుంది.

జనం చెవిలో పువ్వులు పెట్టుకొని వున్నారని అనుకొన్నట్లుంది ఆయన. గన్‌మెన్లను తొలగించాలన్న నిర్ణయం ప్రభుత్వ స్థాయిలో జూన్ నెలలో జరిగితే, సెప్టెంబర్ నెలవరకు దాని అమలు జాప్యం చేయవలసిన అవసరం లేదు. ఒకవేళ ఎస్పీకి అంత పని వత్తిడి వుండి మర్చిపోయాడని అనుకున్నా, రైల్వేస్టేషన్‌కు అధికారులను పంపి, ప్రదర్శన పూర్తి అయ్యే వరకు వుంటామని గన్‌మెన్లు చెప్పినా వినకుండా బలవంతంగా వెనక్కు తెప్పించవలసిన అవసరం లేదు. మూడు నెలలు ఆగిన వారు మరొక మూడు గంటలు ఆగలేకపోతారా?

గన్‌మెన్ల తొలగింపు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి వత్తిడి మీదనే జరిగిందన్నది పసి పిల్లవాడికి కూడా అర్థమయ్యే విషయం. మేయర్ పట్ల వివేకా కక్ష, ఆమెను రాచి రంపాన పెడుతున్న తీరు అందరికీ తెలిసిందే. కాంగ్రెస్‌ను వదలి వేరే పార్టీలోకి వెళ్లి, ప్రజలతో ప్రదర్శన చేయడం ఆయన సహించలేని విషయం. దానితో ఆమెకు వ్యతిరేకంగా నిరసన ధర్నాలు జరపడంతోపాటు, ఆమె మునిసిపల్ ఆఫీస్‌కు రాకుండా అడ్డుకోవాలని బహిరంగంగానే ప్రయత్నం చేశాడు వివేకా. ఆమె ప్రక్కన గన్‌మెన్లు వుంటే ఆమె మీద దాడి వీలుకాదు కాబట్టి, ఆమె ఇంటికి చేరేలోగా వాటిని వెనక్కు రప్పించమని వత్తిడి చేయడం వల్లనే ఎస్పీ గారు అందుకు పూనుకున్నారన్నది స్పష్టం.

వివేకాది రాజకీయ ఆలోచన. రాజకీయ ప్రత్యర్థుల మీద దాడులు, ధర్నాలు చేయడం రాజకీయ వాదులకు సహజంగా వుండే దుర్బుద్ధి. ఎస్పీ హోదాలో అధికారం చలాయించే వ్యక్తి కూడా ఆ పాడు బుద్ధికి లోను కావడం సిగ్గుచేటు కాదా? జిల్లాలో పోలీసులతో సహా అందరు అధికారుల మీద అధికార పార్టీ ఎమ్మెల్యేలు సవారీ చేస్తున్న నిజం అందరికీ తెలుసు. కానీ ఇటువంటి సందర్భాలలో కూడా స్వంత వ్యక్తిత్వం, ఆలోచన చూపలేని వారు ఎస్పీ వంటి బాధ్యతాయుతమైన పద

తరువ 14వ పేజీలో



పెన్నార్‌డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికైన దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న సర్వేపల్లి, కావలి, కోవూరు ఎమ్మెల్యేలు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, మాగుంట పార్వతమ్మ, పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి.


రంజాన్ మరియు దసరా శుభాకాంక్షలు









రంజాన్ మరియు దసరా పండుగలు

ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రజలందరూ సిరిసంపదలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో కలకాలం వర్ధిల్లాలని మనసారా కోరుకొంటూ...

హిందు మరియు ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

మెట్టుకూరు ధనుంజయరెడ్డి
కాంగ్రెస్‌పార్టీ నాయకులు, ఆత్మకూరు.

# దడబడలు సృష్టించిన ప్రజారాజ్యం నేతలు!

కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలలో వుండిన మేయర్ పులిమి శైలజ, ఆనం వెంకటరమణారెడ్డిలు చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో చేరి 20 తేది నెల్లూరు వచ్చిన సందర్భంగా ఘనస్వాగతం లభించింది. మేయర్, ఆనం వెంకటరమణారెడ్డి అభిమానులకు తోడు

## మేయర్, ఆనం వెంకటరమణారెడ్డిలకు అపూర్వ స్వాగతం!

చిరంజీవి అభిమానులు తోడవ్వడంతో నెల్లూరు రైల్వేస్టేషన్ కిటకిటలాడిపోయింది. అనంతరం ఓపెన్ టాప్ జీపును ఎక్కిన మేయర్ పులిమి శైలజ, ఆనం వెంకటరమణారెడ్డి ఊరేగింపుగా ఆత్మకూరు బస్టాండ్‌కు చేరుకొన్నారు. అక్కడ అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం మినీ బైపాసురోడ్డు, రామలింగాపురం



నెల్లూరు నగరంలో ప్రజారాజ్యం పార్టీ నేతలు, కార్యకర్తల ప్రదర్శన.

మీదుగా విఆర్ కాలేజ్ సెంటర్‌ను చేరుకొన్నారు. ఇక్కడ ఎమ్మెల్సీ రాఘవేంద్ర రెడ్డి, వంటి పెంచలయ్య వీరికి స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు కాలినడకన శివ ప్రియ హోటల్ చేరుకున్నారు. ఇక్కడ మేయర్ అనుచరులు బాణాసంచాతో దడబడలు సృష్టించగా ప్రజారాజ్యం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అక్కడ నుంచి గాంధీబొమ్మ వద్దకు వెళ్లి జాతిపితకు నివాళులర్పించారు. ట్రంకు రోడ్డు గుండా ఎసిసెంటర్‌ను చేరిన ఆనం వెంకటరమణారెడ్డి తన తాత స్వర్గీయ ఎసి సుబ్బారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి వినయపూర్వకంగా తలవంచి నమస్కారం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇంత కాలం అవినీతి అక్రమాలకు పాల్పడిన ఎమ్మెల్యేలు వారికి సహకరించిన అధికారులు ఇళ్లకు వెళ్లే సమయం ఆసన్నమైం



తాత ఎసి.సుబ్బారెడ్డి ఆశీర్వాదం కోరుతున్న మనుమడు వెంకటరమణారెడ్డి.

తొరవ 14వ పేజీలో

# కృష్ణపట్నం ఓడరేవులో పోలీస్‌స్టేషన్

కృష్ణపట్నం ఓడరేవులో కొత్తగా పోలీస్‌స్టేషన్ పెట్టనున్నట్లు గుంటూరు రేంజ్ డిఐజి జయరామిరెడ్డి చెప్పారు. 20 తేది నెల్లూరు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ భవిష్యత్తులో కృష్ణపట్నం ఓడరేవు దేశంలోనే పెద్ద ఓడరేవుగా మారే అవకాశం వుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కొత్త పోలీస్‌స్టేషన్ ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం పోర్టు నిర్వాహకులే స్టేషన్ నిర్మాణానికి అవసరమైన స్థలం ఇచ్చారని, ఇక్కడ భవన నిర్మాణ పనులు త్వరిత గతిన జరుగుతున్నాయన్నారు. వీటిని ఎస్పీ మల్లారెడ్డి పరిశీలిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో అతిపెద్ద పోలీస్‌స్టేషన్‌గా కృష్ణపట్నం ఎదిగే సూచనలున్నాయని డిఐజి వివరించారు.

## అతిపెద్ద స్టేషన్‌గా అవతరించనుంది

## మేయర్ గన్‌మెన్ల తొలగింపు!

కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రజారాజ్యం పార్టీలో చేరి నెల్లూరు రైల్వేస్టేషన్‌లో దిగిన మేయర్ పులిమి శైలజకు గన్‌మెన్లను తొలగించి అధికారపార్టీ షాక్ ఇచ్చింది. మేయర్‌కు ఎమ్మెల్యే అనుయాయుల నుంచి బెదిరింపు ఫోన్లు

తొరవ 14వ పేజీలో








20వ డివిజన్ ప్రచారంలో తెలుగుదేశం అభ్యర్థి వెంకటేశ్వర్లుతో పాటు నైవి.నాయుడు, మున్వర్, శైలేంద్రబాబు, సుధాకర్ తదితరులు.

# మేయర్ కేసులో వాదనలు ముగిసాయి!

నెల్లూరు మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ శ్రీమతి పులిమి శైలజను పదవి నుంచి తొలగించడానికి ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసుపై హైకోర్టులో నడుస్తున్న కేసులో ఉభయపక్షాల వాదనలు ముగిసాయి. 23తేది మధ్యాహ్నం శైలజ పక్షంగా సీనియర్ న్యాయవాది ఎస్.రామచంద్రరావు పటుత్వంతో కూడిన వాదన విన్పించారు. అంతకు క్రితం ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది ఎస్.ఆర్.అశోక్, ప్రభుత్వ పక్షంగా అడ్వకేట్ జనరల్ సి.వి.మోహన్‌రెడ్డి తమ వాదనలు విన్పించారు.

తన పదవి తొలగింపుకు ఇచ్చిన షోకాజ్ నోటీసును రద్దు చేయడంతో పాటుగా, ఎన్నికైన మేయర్లకు అటు వంటి నోటీసులు ఇచ్చే అధికారాన్ని ప్రభుత్వానికి కల్పిస్తున్న చట్టాన్ని రద్దు చేయమన్నది మేయర్ కేసు సారాంశం. ఎన్నో చట్టపరమైన అంశాలు దాగివున్న ఈ కేసులో తమ తీర్పును రిజర్వులో పెడుతున్నట్లు ప్రకటించారు న్యాయమూర్తులు.

# ఎన్నిక చిన్నది ప్రభావం పెద్దది!

టిక్కేమిట్ట, శోభన్‌నగర్, శాంతి నగర్, బట్వాడిపాళెం, లెక్చరర్స్‌కాలనీ తదితర ప్రాంతాలతో కూడిన నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ 20డివిజన్ ఉపఎన్నిక రేపు 29తేది జరగబోతున్నది. ఒక మునిసిపల్ కార్పొరేటర్ ఎన్నిక అంటే పెద్దగా లెక్క పెట్టదగింది కాదు. కానీ ఈ చిన్న ఎన్నిక జిల్లా రాజకీయాల మీద పెద్ద ప్రభావం చూపబోతున్నది. అందువల్ల దీనికి ఎక్కడలేని ప్రాధాన్యత లభిస్తున్నది.

ముఖ్యంగా రెండు రాజకీయ అంశాలు ఇందులో ఇమిడి వున్నాయి.

**నెల్లూరు 20వ డివిజన్ ఉపఎన్నిక చిత్రమిది.**

మొదటిది ఎమ్మెల్యే ఆనం వివేకానంద రెడ్డి ప్రజాదరణ, రెండవది కార్పొరేటర్ భానుశ్రీ ప్రజామోదం. వివేకా ప్రజలలో రోతపట్టిపోయాడని, రేపటి ఎన్నికలలో ఆయన గెలిచే అవకాశం ఎంత మాత్రం లేదని, అందువల్ల మళ్లీ టిక్కెట్ ఇవ్వడమంటే ఒక సీటు కోల్పోవడమే అవుతుందని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు ఒక ప్రచారం వుంది. ఈ వార్డు ఎన్నికలలో కాంగ్రెస్ ఓటమికి గురైతే ఆ అభిప్రాయం నిజమని రుజువౌతుంది. మహిళా కార్పొరేటర్ భానుశ్రీని నెల్లూరు మేయర్‌ను చేయాలని చాలా కాలం నుంచి ప్రయత్నం చేస్తున్నాడు వివేకానందరెడ్డి. అయితే, ఆమెకు ప్రజామోదం లేదని తన స్వంత తమ్ముడితో సహా తలిమా ఎమ్మెల్యేలు ఒప్పుకోకపోవడంతో, వీలు కాలేదు. ఇష్టం లేకున్నా పులిమి శైలజను గద్దెనెక్కించాల్సి వచ్చింది. ఆ ఆక్రోశంతో మూడేళ్లుగా ఆమెను రాచి రంపాన పెడుతున్నాడు. అందరూ అనుకున్నట్లు భానుశ్రీ వల్ల ప్రజలలో వ్యతిరేకత లేదని రుజువు చేయడానికి ఈ ఉప ఎన్నికను ఒక సాధనంగా వాడుతున్నాడు వివేకానందరెడ్డి. ఆ ఉద్దేశంతోనే ఆమెను ఎన్నికల ఇన్‌ఛార్జిగా పెట్టి, ఇల్లిల్లు తిరిగి ఓట్లు అడగమని తిప్పుతున్నాడు.

సాంప్రదాయంగా కాంగ్రెస్ అనుకూల డివిజన్ ఇది. గత ఎన్నికలలో కాంగ్రెస్‌కు 886 ఓట్లు వస్తే, తెలుగు దేశానికి కేవలం 457 ఓట్లు మాత్రం పోలయ్యాయి. మొత్తం ఓట్లలో ముస్లింల సంఖ్య 40 శాతం వరకు వుంది. ఎస్సీ కులాలు కూడా పెద్దసంఖ్యలో వున్నాయి. గత ఎన్నికలలో గెల్చిన పోలుబోయిన సుధాకర్ మరణం వల్ల ఉప ఎన్నిక జరుగుతున్నది. ఆ సానుభూతి కోసం ఆయన కుటుంబ సభ్యుడినే నిలబెట్టింది కాంగ్రెస్ పార్టీ. వారిది సంపన్న కుటుంబం. ఓటుకు ఐదు వేల లెక్కన పంచడానికి కూడా సిద్ధమౌతున్నారు ఇప్పుడు. తెలుగుదేశం అభ్యర్థి ఆర్థికంగా బలహీనుడు. పార్టీ నుంచి కూడా ఆయనకు సరైన సహకారం అందడం లేదు. అటు ఆర్థిక బలం, ఇటు అంగబలం విషయంలో కాంగ్రెస్ అభ్యర్థికి ధీటుగా నిలవలేక ఏటికి ఎదురీదుతున్నాడు.




ఈద్ - ముబారక్



దివి నుండి భువికి
ఖురాన్ పంపబడిన మాసం
ఉపవాస దీక్షలతో
అందరూ పవిత్రులయ్యే మాసం
భక్తి శ్రద్ధలతో తనను
ఆరాధించే వారికి "అల్లా"
పుణ్యఫలాలు ప్రసాదించే
రంజాన్ పండుగ సందర్భంగా
హిందు,ముస్లిం, క్రైస్తవ సోదరులకు
ఈద్ - ముబారక్.



సయ్యద్ సమి
నెల్లూరు జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్
నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి



నాగార్జున సాగర్ రెండోదశ సాధనకై
శ్రీ మాదాల జానకిరామ్ గారి
మహా పాదయాత్ర

మహాసభ 22-09-2008 కురిచేడు గ్రామంలోని జవహార్ కెనాల్ వద్ద మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభమైనది. అనంతరం పాదయాత్ర ఈక్రింది ప్రాంతాల గుండా సాగుతుంది. ప్రజలందరూ పాదయాత్రను జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

| | | |
|---|---|---|
| 22-09-2008 సోమవారం | 25-09-2008 గురువారం | 28-09-2008 ఆదివారం |
| బూదవంపాడు (రాత్రి బస) | కామేపల్లి (రాత్రి బస) | పెద్దయిర్లపాడు (రాత్రి బస) |
| 23-09-2008 మంగళవారం | 26-09-2008 శుక్రవారం | 29-09-2008 సోమవారం |
| రాజంపల్లి (మధ్యాహ్నం భోజనం) | చిర్రకూరపాడు (మధ్యాహ్నం భోజనం) | గుండుపల్లి (మధ్యాహ్నం భోజనం) |
| 23-09-2008 మంగళవారం | 26-09-2008 శుక్రవారం | 29-08-2008 సోమవారం |
| పొదిలి (రాత్రి బస) | కందుకూరు (రాత్రి బస) | మోపాడు (రాత్రి బస) |
| 24-09-2008 బుధవారం | 27-09-2008 శనివారం | 30-09-2008 మంగళవారం |
| మర్రిపూడి (మధ్యాహ్నం భోజనం) | పొన్నలూరు (మధ్యాహ్నం భోజనం) | పామూరు (మధ్యాహ్నంభోజనం) |
| 24-09-2008 బుధవారం | 27-09-2008 శనివారం | 30-09-2008 మంగళవారం |
| జువ్విగుంట (రాత్రి బస) | కె. అగ్రహారం (రాత్రి బస) | వరికుంటపాడు (రాత్రి బస) |
| 25-09-2008 గురువారం | 28-09-2008 ఆదివారం | 01-10-2008 బుధవారం |
| పెట్లూరు (మధ్యాహ్నం భోజనం) | మాలెళ్ళ (మధ్యాహ్నం భోజనం) | వద్రాద |

నాగార్జున సాగర్ జలాల సాధన సమితి

పాదయాత్ర సాగే ప్రతి గ్రామంలోనూ సాగర్ జలాల సాధన సమితి పతాకావిష్కరణ సభా కార్యక్రమాలు జరుగుతాయి.

# సోమశిల జలాలు తరలిస్తే ఊరుకోం... ఉద్యమిస్తాం!

నెల్లూరు జిల్లాలోని సోమశిల ప్రాజెక్టు నుంచి రాయలసీమ ప్రాంతానికి నీటిని తరలిస్తే ఉద్యమం చేపట్టాలని సోమశిల జలాల పరిరక్షణ కమిటీ నిర్ణయించింది. రాజకీయ పార్టీలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటైన పరిరక్షణ కమిటీ తన తొలి రైతు సదస్సును ఈ నెల 22వ తేదిన నెల్లూరు టౌన్‌హాల్‌లో నిర్వహించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖరరెడ్డి సీమ ప్రాంత ప్రయోజనాల కోసం జిల్లాకు తీరని అన్యాయం తలపెట్టాడని సోమశిల రిజర్వాయర్ నీటిని త్రాగునీటి పేరుతో రాయలసీమ ప్రాంతానికి తరలించేందుకు అధికారికంగా ఉత్తర్వులు కూడా జారీ చేయడం అన్యాయమన్నారు. కడప, ప్రొద్దుటూరులకు త్రాగునీరు, ఇడుపులపాయ ఐఐటికి, కదిరిలోని సైన్సు సిటీకి, చిలమత్తూరు నాలెడ్జి సిటీకి నీటిని తరలించే ప్రయత్నాలు సాగుతున్నాయి. జిల్లా ఇరిగేషన్ అధికారుల అనుమతి లేకుండానే కడపజిల్లా సిద్ధవటం ప్రాంతం నుంచి 8 అడుగుల వ్యాసార్థం గల రెండు పైపులైన్ల ద్వారా నీటి తరలింపుకు 15 వందల కోట్ల రూపాయలు కేటాయించారు. ఈ నిధులతో పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి. తొలుత 12.5 టి.ఎం.సిల నీటిని తరలించాలని నిర్ణయించారు. అయితే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడం వల్ల 4.80 టి.ఎం.సిలకు తగ్గించడం జరిగింది.

తరలించే 4.80 టి.ఎం.సిల నీటికి బదులు సముద్రపు నీటిని శుద్ధిచేసి సర్వేపల్లి రిజర్వాయర్‌కు అందిస్తారని ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు కృష్ణపట్నం వద్ద డీసెలినేషన్ ప్లాంటును ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకు అయ్యే ఖర్చును ఏ శాఖ భరిస్తుందనే విషయం ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులలో పేర్కొన లేదు. జిల్లాలో త్రాగునీరు, సాగునీరు సరిగా లేక పలు ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. ఉదయగిరి, రాపూరు, ఆత్మకూరు, వెంకటగిరి తదితర ప్రాంతాల నుంచి ప్రజలు వలసలు పోతున్నారు. నాగార్జునసాగర్ నీటిని ఉదయగిరి ప్రాంతానికి ఇవ్వాలన్న ప్రతిపాదన వున్నా ఇది కలగానే మిగిలిపోయింది.

వెలుగొండ ప్రాజెక్టు కాల్వ ద్వారా నిర్మించాలనుకొన్న సీతారాం సాగర్ రిజర్వాయర్ సామర్థ్యాన్ని 8 టి.ఎం.సిలకు కుదించారు. రాళ్లపాడు ప్రాజెక్టు వరకు పొడిగించిన గొట్టిపాటి కొండపనాయుడు కాల్వను తక్కువ పరిణామంతో తీసుకెళ్ళి వింజమూరు, కలిగిరి, కొండాపురం, జలదంకి మండలాలకు సాగునీరు అందకుండా చేశారని సదస్సులో పాల్గొని ప్రసంగించిన వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సోమశిల జలాల తరలింపుపై వివిధ రాజకీయ పక్షాల నాయకుల అభిప్రాయాలను సేకరించడం జరిగింది. వాటిని దిగువనిస్తున్నాం.



సోమశిల జలాల తరలింపును నిరసిస్తూ పోరాటం చేయాలని ముక్తకంఠంతో నినదిస్తున్న ప్రతిపక్షనేతలు బల్లి దుర్గాప్రసాద్, వంకి పెంచలయ్య, ఆంజనేయరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, భానురాజు, పముజుల దశరథరామయ్య, కంభం విజయరామిరెడ్డి, బెజవాడ ఓబుల్‌రెడ్డి.

## తీరని అన్యాయం

సోమశిల ప్రాజెక్టు నుంచి రాయలసీమ ప్రాంతానికి నీటిని తరలిస్తే జిల్లా రైతాంగానికి తీరని అన్యాయం జరిగే ప్రమాదం వుంటుంది. రాయలసీమ ప్రాంతానికి నీటిని తరలించాలని ప్రభుత్వం నిర్ణయించడం సమంజసం కాదు. జిల్లాలో పలు మండ



లాల్లో సాగునీరు, త్రాగునీరు లేక ప్రజలు అవస్థలు పడుతుంటే వీరిని కాదని రాయలసీమ ప్రాంతానికి తరలించాలనుకోవడం సిగ్గు చేటు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి నీటిని తరలించే విషయం మానుకోవాలి.

**టి.పి.భానురాజు,**
సిపిఎం జిల్లా కార్యదర్శి.

## దురాలోచన మానుకోవాలి!

సోమశిల ప్రాజెక్టు నుంచి రాయలసీమ ప్రాంతానికి నీటిని తరలించే దురాలోచనను ముఖ్యమంత్రి మానుకోవాలి. గత 4 సంవత్సరాల నుంచి సోమశిల, కండలేరు జలాశయాలు నిండుగా వుంటున్నాయి. దీంతో ముఖ్యమంత్రి తన సొంత జిల్లాకు



నీటిని తీసుకెళ్లాలని నిర్ణయించుకొన్నాడు. జిల్లాలో నిర్మాణంలో వున్న అన్ని కాల్వలు పూర్తయితే వ్యవసాయ రంగానికి 113 టిఎంసిల నీరు అవసరం అవుతుంది. భవిష్యత్తులో ఈ సమస్య మరింత తీవ్రం కానుంది.

**సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి,**
టిడిపి జిల్లా అధ్యక్షుడు.

## రైతు సంఘాలు పోరాడాలి



సోమశిల ప్రాజెక్టు నుంచి రాయలసీమ ప్రాంతానికి నీటిని తరలించకుండా అన్ని రైతు సంఘాలు కలసి పోరాడాలి. సోమశిల నుంచి తరలించే 4.80 టి.ఎం.సిల నీటిని శ్రీశైలం రిజర్వాయర్ నుంచి సోమశిల ప్రాజెక్టుకు సరఫరా చేయాలి. అలా జరగని పక్షంలో జిల్లా రైతాంగం, ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం వుంది. ప్రజలు, రైతుల అవసరాలను దృష్టిలో వుంచుకొని ముఖ్యమంత్రి తీసుకొన్న నిర్ణయాన్ని విరమించుకోవాలి.

**పముజుల దశరథరామయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి.**



# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గొప్ప సువర్ణావకాశం

నెల్లూరులో అనతికాలంలోనే అతి పెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా పేరుగాంచిన

మీ కేర్ దంత వైద్యశాల వారి అద్భుత కానుక

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు, రిటైర్డ్ ఉద్యోగుల ట్రీట్‌మెంట్‌కు అయ్యే మొత్తం ఖర్చును తిరిగి పొందే (రీయంబర్స్‌మెంట్) సదుపాయం.

Proceedings No : 20552/L.C.B/2007



డా॥ ఆలూరు స్వరూప్‌కుమార్‌రెడ్డి MDS
ఎండోడాంటిస్ట్ & కాస్మొటిక్ డెంటల్ సర్జన్
Asst.Professor Endodontics

| | | |
|---|---|---|
| డా॥ పి.శేషారెడ్డి MDS<br>Prosthodontist<br>కట్టుడు పళ్ల నిపుణులు | డా॥ అభినాష్ MDS<br>Pedodontist<br>చిన్న పిల్లల దంత వైద్య నిపుణులు | డా॥ శివరామకృష్ణ MDS<br>Periodontist<br>చిగుళ్ల వ్యాధి నిపుణులు |
| డా॥ జ్ఞానసాగర్ MDS<br>Oral & Maxillofacial Surgeon<br>నోరు, దవడలు, ముఖము శస్త్ర చికిత్స నిపుణులు | డా॥ షణ్ముఖి MDS<br>Orthodontist<br>ఎత్తు పళ్లు సరిచేయు నిపుణులు | డా॥ నాగచంద్రన్ MDS<br>Orthodontist<br>ఎత్తుపళ్లు, వంకరటింకరపళ్లు సరిచేయు నిపుణులు |

CARE
SUPER SPECIALITY
DENTAL HOSPITAL
POGATHOTA, NELLORE.

ISO 9001 : 2000
సర్టిఫికేట్ పొందిన ఏకైక
సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల

కేర్ సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల
పొగతోట, నెల్లూరు - ఫోన్ : 2303300

# స్మృత్యంజలి



శ్రీ అల్లంపాటి సీతారామిరెడ్డి గారు
(మాజీ కరస్పాండెంట్)
రామకృష్ణ విద్యా సంస్థలు - అల్లూరు.

నిర్మలమైన మనస్సు... నిండైన చిరునవ్వుతో

ఎందరి జీవితాల్లోనో వెలుగులు నింపిన అమృతమూర్తి

మా పిన తండ్రి

## శ్రీ అల్లంపాటి సీతారామిరెడ్డి

తేది 23-09-2008 మంగళవారం స్వర్గస్తులైనారు

వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ దేవదేవుని ప్రార్థిస్తున్నాము.

**: ఉత్తరక్రియలు :**

తేది 03-10-2008 శుక్రవారం రాత్రి **నిలువు**

తేది 04-10-2008 శనివారం **పెద్దకర్మ**

అల్లూరు పేటలోని సీతారామిరెడ్డి గారి స్వగృహంలో జరుగును.

కావున తెలియజేయడమైనది.

బాధాతప్త హృదయంతో...

అల్లంపాటి విజయవర్ధన్‌రెడ్డి

Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.